# వేలంపాట

కన్నప్పని చూస్తే ఎవరికైనా సరే నవ్వు రాకుండా ఉండదు. చదువుకుంటున్న చిన్నపిల్లల దగ్గర్నుంచి ముసలివాళ్ళదాకా అతన్ని ఏవిధంగానైనాసరే ఏడిపించందే వదలరు. అలాగంటే కన్నప్ప వెర్రివాడని కాదు. ముప్ఫై సంవత్సరాల క్రిందట మూడో క్లాసు మూడేళ్లు వరసగా ఫేలయి, ఆఫీసులో గుమాస్తాగా చేరాడు. అదీ ఎకౌంట్సు డిపార్టుమెంట్‌లో! అసలు అతన్ని అందరూ ఏడిపిస్తారంటే కారణం లేకపోలేదు. తనకు తెలిసిన వారందరికంటే తను ఎంతో తెలివయినవాడనని అనుకుంటాడు. కాని అన్ని విషయాలలోనూ పప్పులో కాలువేస్తాడు.

ముప్ఫై సంవత్సరాల క్రిందట కొన్న చేతివాచి అహర్నిశలు చేతికి తగిలించుకునే ఉంచేవాడు కన్నప్ప. ఒకవేళ అది చెడిపోయినా, ఆగిపోయినా దాన్ని తన చేతినుంచి విడదీసేవాడు కాదు. నాలుగు రోజులై వరసగా గడియారం నడవడం లేదు. అందుకు కన్నప్పకి చాలా కోపం వచ్చింది. దానికితోడు హనుమంతరావు

ఆలోచన మందులా పనిచేసింది. హనుమంతరావు కన్నప్ప తోటి గుమస్తా. అందరికన్నా కన్నప్పకి హనుమంతరావుమీద ఎక్కువ అభిమానం. గడియారాన్ని వేలం వేయించాలని హనుమంతరావు చెప్పిన ఆలోచన కన్నప్పకి బ్రహ్మాండంగా తోచింది. వేలం వేయించడానికి సంసిద్ధుడయాడు. వేలం పాడేందుకు వేరే ఒక గుమాస్తాని నియమించాలని, ఆ గుమాస్తాకి వేలం పాటలో అయిదు రూపాయలు ఇచ్చివేయాలని నిర్ణయించాడు హనుమంతరావు. దానికి కన్నప్ప ఒప్పుకున్నాడు. గడియారం వేలం వేయబడే వార్త ఆఫీసులో అందరికీ అందజేశాడు హనుమంతరావు. ఆఫీసు గుమస్తాలందరికీ సాయంకాలం అయిదు గంటలకు ఆఫీసుకు ఎదురుగా నున్న మైదానంలో చేరుకోవాలని నోటీసు పంపించడమయింది. ఆనాడు జీతాల రోజు గాబట్టి వేలంపాట పోటీ బాగుంటుందని కన్నప్ప గట్టిగా నమ్మాడు. హనుమంతరావు ఒక్కడే తన శ్రేయోభిలాషి అని ఆనాడు పూర్తిగా దృఢపరుచుకోగలిగాడు.

సాయంకాలం అయిదు గంటలకి గుమస్తా


## నపుంసకతైలం

అంగ, నరములు బలహీనతచెంది చిన్నదైన శక్తి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతిచెందిన గ్యారంటీమందు. 1 సీసా రూ 10/- వి. పి. రూ 1 0 0.

## గర్భనిరోధిని

అనేక వేలమందిచే వాడబడి, నమ్మకంగా గుణంయిచ్చినదని నిర్ధారణ అయినమందు. సంతాన నిరోధమునకు ప్రభుత్వంవారుకూడా ప్రచారముచేయుచున్నారు. శరీరారోగ్యముకు ఏమాత్రం భంగంలేని 48 సంవత్సరములు ప్రఖ్యాతి గలమందు స్త్రీలు బహిష్టు సమయములో సేవించిన యికమీదట గర్భమురాదు. 1 సీసా రు 10/-లు. వి. పి. ఖర్చు రు 1/- కావలసినవారు రు 1/- ముందుగా పంపేది.

డాక్టర్ రత్నం సన్సు మెడికల్ హాల్, మలకపేటబిల్డింగ్స్, హైదరాబాదు (దక్కన్)



## నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నిర్బలత, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.
పి. సి. ఏ. &కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి-నెల్లూరు జిల్లా.



టెలిగ్రాం: PARIVARTAN

# రు. 67,500

రిజిస్టర్డు నెం. 5025

## అన్నీ సరియైన 16 బహుమతులకు పంచిపెట్టబడును.

అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడినవి

| | | |
|---|---|---|
| అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 4500 లు |
| మొదటి రెండు వరసలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 1400 లు |
| మొదటి ఒకవరస సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 125 లు |
| a, b or a, c సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 20 లు |

| | | | |
|---|---|---|---|
| a | b | | |
| c | | | |
| | | | |
| | | | |

ఇచ్చట చూపిన చదరంలో 10 నుండి 25 వరకు అంకెలు వాడి నిలువుగా గాని, అడ్డముగాని, అయిమూలలుగా గాని ఎటు కూడినను మొత్తం 70 వచ్చునట్లు చేయవలెను. ఒకసంఖ్య ఒకసారే వాడవలెను.

ఆఖరు పోస్టింగు తేది 8-12-52. ఫలితము 19-12-52

ప్రవేశరుసుము: ఒక ఎంట్రీకి రు. 1/-; 4 ఎంట్రీలుకు రు. 3/-లు, 8 ఎంట్రీల ప్రతిసెట్టుకు రు. 5/-

రూల్సు: పై రేటువంతున రుసుముతో సాదాకాగితం మీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును. రుసుము మనియార్డరు ద్వారా గాని పోస్టల్ ఆర్డరు ద్వారా గాని, బ్యాంకుడ్రాఫ్టు ద్వారా గాని పంపవలెను. ఎంట్రీలు రిజిస్టరు కవరులో పంపితే మంచిది. ఢిల్లీలో ఒక పెద్ద బ్యాంకులో డిపాజిటు చేసిన సీల్డుసొల్యూషనుతో, లేక దానివరుసలతో సరిపోలియుండు సొల్యూషను లేక వరుసలు మాత్రమే సరియైనవిగా ఎంచబడును. సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడండి. పై బహుమతి మొత్తము రు. 67,500/-లు మాకు చేరిన అంతా సరైన సొల్యూషనుల సంఖ్యను బట్టి మారును, కాని గ్యారంటి చేయబడిన బహుమతులు మారవు. ఫలితములకుగాను ఎంట్రీలతో స్వంత అడ్రెసు వ్రాసి బిళ్ళ అంటించిన కవరు పంపవలెను. మానేజరు తీర్పు ఖాయనుగాను లా ప్రకారము బద్ధమైనదిగాను వుండును. మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రెసుకు పంపండి.

గతపోటీ ఫలితం

| | | | |
|---|---|---|---|
| 20 | 16 | 25 | 13 |
| 21 | 17 | 24 | 12 |
| 18 | 22 | 11 | 23 |
| 15 | 19 | 14 | 26 |

మొత్తం 74

**Maya Distributors(43)Regd, 558, Chandni Chowk. P. B. 73A. Dehli**



లందరూ మైదానంలో హాజరయారు. గడియారం చేత్తో పట్టుకుని వేలంపాట పాడ్డానికి ఒక గుమస్తాని ఎన్నుకున్నారు

"కన్నప్పగారి రిష్టువాచి వేలంపాట ఖరీదు ఒక్క అయిదురూపాయిలే" అని వేలంపాట మొదలు పెట్టాడు గుమస్తా. అమాంతంగా గుండె ఆగిపోయినట్లయింది. కన్నప్పకి. కాని వేలం అని జ్ఞాపకానికి రాగానే మనసు కుదుటపడ్డది.

"కన్నప్పగారి బంగారు ముద్దలాంటి చేతి గడియారం పదిరూపాయిలు. ఇరవై రూపాయిలు! ఇరవై అయిదు రూపాయిలు" కన్నప్ప హృదయం ఆనందంతో ఊగిసలాడింది. దమ్మిడీకి పనికిరాని వాచి అయిదు నిమిషాలలో పాతిక రూపాయిల విలువగలది అయింది. హనుమంతరావు అతని కళ్ళల్లో దేముడయాడు. "ముప్పై రూపాయిలు."

హనుమంతరావు కన్నప్ప చెవిలో అన్నాడు. "కన్నప్పగారూ మీ వాచీ ఖరీదయిందిలా ఉంది. లేకపోతే పోటీ ఇంత జోరుగా ఉంటుందా? ఇంతమంచిది వేలం వేయడం నాకేమీ నచ్చలేదుసుమండీ." కన్నప్ప మెదడులో ఆలోచనలు పరుగులెత్తాయి "అవునోయ్ నేను కూడా అదే ఆలోచిస్తున్నాను అసలు ఇటువంటి వాచీలు ఈ రోజుల్లో లేవంటేనమ్ము. కాని ఏం చేస్తాం? ఇంతదాకా వచ్చిన తరువాత ఇప్పుడు వేలం లేదంటే నోట్లో గడ్డిపెడ్తారు" అని కన్నప్ప తన విచారాన్ని తెలియబర్చాడు. "ముప్పై అయిదు రూపాయిలు" "నలభైరూపాయలు" నలభై అయిదురూపాయిలు." వేలంపాట పోటీ జోరుగావుంది. "మీకు మళ్ళీ మీ వాచీ కావాలంటే ఒక్కటే ఒక్క ఉపాయం ఉంది. అలా చేస్తే మీ వాచీ మీకు దక్కుతుంది" అన్నాడు హనుమంతరావు. ఈ మాటలు కన్నప్పలో ఉత్సాహాన్ని రేకెత్తించాయి "ఆ ఉపాయం ఏమిటో వెంటనే చెప్పవోయ్." అని ఆరాటంతో అన్నాడు.

"స్వయంగా మీరే ఏభైరూపాయిలకి వాచీ తీసుకోండి." అని ఊదాడు హనుమంతరావు.

"నా వాచీకి నేనే..."


"నే నున్నానుగా పాడండీ" అని ఆవేశంతో అన్నాడు హనుమంతరావు.


"ఏభై రూపాయిలు" అనేశాడు కన్నప్ప గుమస్తాలు ఒక్కరొక్కరే జారుకున్నారు.

"ఏభైరూపాయిలు ఒకటి, ఏభైరూపాయిలు రెండు; ఏభైరూపాయిలు మూడు." అన్నాడు గుమాస్తా. కన్నప్ప దగ్గర ఏభై రూపాయిలు తీసుకుని గడియారాన్ని అతనికి ఇచ్చేశాడు—వేలం వేసిన గుమస్తా." కన్నప్పకి గుండె ఆగిపోయినట్లయింది.

"మరి నా డబ్బో" అని ఏడుపుముఖంతో హనుమంతరావుని అడిగాడు. "మీ డబ్బు మీదే. వేలం వేసిన అతనికి అయిదు రూపాయలు ఇస్తానని ఒప్పుకున్నారు కదూ మీరూ? ఇదుగో ఏభై రూపాయలకి మీ వాచి వేలంలో మీరు పాడుకున్నారు. దీంట్లో అయిదు రూపాయలు పోగా నలభై అయిదు రూపాయలు ఇవిగో తీసుకోండి" అని హనుమంతరావు 45 రూపాయలు కన్నప్పకి ఇచ్చివేశాడు. అయిదు రూపాయలు పోతే పోయాయికాని తన గడియారం పోలేదని సంతోషించాడు కన్నప్ప.

మర్నాడు హనుమంతరావు సెక్షన్‌లో అందరికీ పకోడీ, టీ ఇప్పించాడు - కన్నప్పకికూడా. ఎందుకో అర్థం అయింది కాదు కన్నప్పకి. కాని తరువాత తెలిసింది అతనికి. తనదగ్గర అయిదు రూపాయలు కొట్టేయడానికే హనుమంతరావు వేలంపాట ఏర్పాటు చేశాడని. కాని అతన్ని ఏమీ అనలేకపోయాడు కన్నప్ప, కారణం తన తెలివితక్కువ తనమే అని అతనికి తెలుసు. ★



11/1. Jai Narain ch lane. Calcutta 9

కుష్ఠు ★ బొల్లి

నరాల మేహపుచ్చులు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం జి వి రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.